
ప్రజాశక్తి
శనివారం 20 జనవరి 2024 5 విజయనగరం



సిటియులో పిజి అడ్మిషన్లకు నోటిఫికేషన్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కేంద్రీయ గిరిజ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగామ్‌లలో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు ఎన్‌టిఎ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ పీజీ నోటిఫికేషన్ విడుదల చేసిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టివి కట్టిమని తెలిపారు. దేశంలోని వివిధ జాతీయ విశ్వ విద్యాలయాలు, ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలోనే కాకుండా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో పిజిలో అడ్మిషన్ పొందడానికి అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు cuet-pg@nta.ac.in లేదా https://pgcuet.samarth.ac.in అనే వెబ్‌సైట్ ద్వారా ఈనెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ పనివేళలలో నేరుగా వచ్చి సంప్రదించ వచ్చునని తెలిపారు.

39వ రోజుకు అంగన్వాడీల సమ్మె



కలెక్టరేట్ ఎదుట మానవహారం నిర్వహిస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 39వ రోజుకు చేరుకుంది. సమ్మెను విఫలం చేసేందుకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా అంగన్వాడీలు మాత్రం పట్టు సడలకుండా పోరాడుతున్నారు. అందులో భాగంగా గురువారం కలెక్టరేట్ వద్ద మానవహారం చేపటారు. ఈ సందర్భంగా ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.పైడిరాజు మాట్లాడుతూ జులైలో వేతనాలు పెంచుతామని చెబుతున్న ప్రభుత్వం ఎంత ఇస్తారో చెప్పి జిఒ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రులు సమస్యలన్నీ పరిష్కరించామని చెప్పడం సరికాదన్నారు. సమస్యలు పరిష్కరిస్తే ఆదేశాలు ఎందుకివ్వరని ప్రశ్నించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

కొత్తవలస : పట్టణంలో అంగన్వాడీల సమ్మె శిబిరం వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. సిఎం జగన్‌కు మంచి మనసు ప్రసాదించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు కె.తులసి, శంకరావతి, సిఐటియు నాయకులు గాడి అప్పారావు పాల్గొన్నారు.

గజపతినగరం : స్థానిక బ్రిడ్జి జంక్షన్ నుంచి కాంప్లెక్స్ కూడలి వరకు అంగన్వాడీలు ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షులు సుభాషిణి, సెక్టార్ లీడర్లు రమణమ్మ, రాములమ్మ, సన్యాసమ్మ, దమయంతి, నాగమణి, సుజాత, నారాయణమ్మ, జ్యోతి, రామలక్ష్మి పాల్గొన్నారు.

శృంగవరపుకోట : పట్టణంలోని దేవి కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీలు నివాళులర్పించి, వినతిపత్రాన్ని అందజేశారు. తొలుత అంగన్వాడీల సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా దేవి కూడలికి చేరుకొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు డి.శ్యామల, డి.జయలక్ష్మి, వి.మాణిక్యం, కె.సుశీల పాల్గొన్నారు.

జామి : స్థానిక అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం అంగన్వాడీలు నిరసన తెలిపారు. వీరికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కనకమహాలక్ష్మి, రామలక్ష్మి, శ్రీదేవి, వరలక్ష్మి, శారద పాల్గొన్నారు.

గంట్యాడ : గంట్యాడ ఎస్‌సి కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీలు వినతులు అందించారు. అనంతరం గంట్యాడలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎం.కళాకుమారి, ఎల్.చంద్రవేణి, బి.వెంకటలక్ష్మి, ఆర్.ఎర్రయ్యమ్మ పాల్గొన్నారు.



గంట్యాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

సిఎం జగన్ మనసు మార్చాలని అంబేద్కర్ విగ్రహాలకు వినతులు

స్పృహతప్పి పడిపోయిన కార్యకర్త

బాడంగి : ప్రభుత్వం అంగన్వాడీల పైన ఉక్కు పాదం మోపుతూ సిడిపిఒలు, సూపర్‌వైజర్లు పెడుతున్న మానసిక ఇబ్బందులతో బాడంగి సమ్మె శిబిరంలో పెరుమాళి గ్రామానికి చెందిన కార్యకర్త అనురాధ గురువారం స్పృహ తప్పి పడిపోయింది. ఆమెను హుటాహుటిన స్థానిక సిహెచ్‌సికి తరలించి చికిత్స అందించారు. అంగన్వాడీ కార్యకర్తకు ఎటువంటి హాని జరిగినా ప్రభుత్వానిదే బాధ్యతని సిఐటియు నాయకులు ఎ.సురేష్ అన్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అంగన్వాడీ కార్యకర్త

హామీలు అమలు చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వైవి

బొబ్బిలి : అంగన్వాడీలకు ఎన్నికల్లో సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బొబ్బిలిలో అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే అదనంగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ఐసిడిఎస్‌ను బలోపేతం చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని 39రోజులుగా సమ్మె చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టకు పోయి సమస్యలను పరిష్కరించకుండా జటిలం చేయడం సరైనది కాదు అన్నారు. తక్షణమే ఎన్నికల హామీలను అమలు చేసి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటం ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు కామేశ్వరి, ఉమాగౌరి, నిర్మల, పద్మ, అంగన్వాడీలు పాల్గొన్నారు.



అంగన్వాడీల సమ్మె శిబిరంలో కూర్చున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వైవి

వేతనం పెంపుదలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని ఎపిటిఎఫ్ (257) జిల్లా నాయకులు జెసి రాజు సందర్శించి మద్దతు తెలిపారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. జెసి రాజు మాట్లాడుతూ వేతన పెంపుదలపై ముఖ్యమంత్రి తక్షణం స్పందించాలని కోరారు. అంగన్వాడీల అందిస్తున్న సేవలు, తల్లులు, గర్భిణులు, పిల్లల భవిష్యత్తు ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని వేతనాన్ని పెంచాలని కోరారు. ఈ సందర్భంగా జెసి రాజు, బంగురు జోగినాయుడు రూ.5000 పోరాట నిధిని విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శంకరరావు , ఎపిటిఎఫ్ ప్రతినిధులు పద్మావతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.



విజయనగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

బకాయిలు విడుదల చేయాలి

యుటిఎఫ్ నిరసన ర్యాలీ, ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఉపాధ్యాయులకు సంబంధించి పిఎఫ్, ఎపి జిఎల్ఐ, పిఆర్‌సి, ఇఎల్, డిఎలకు బకాయిలు రూ.18 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు, ఎంజి రోడ్డు మీదుగా గంటస్థంబం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జెవిఆర్‌కె ఈశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ చేసిన పోరాట ఫలితంగా రూ.1200 కోట్లు మాత్రమే చెల్లించారన్నారు. మిగతా బకాయి నేటికీ చెల్లించకపోవడం దారుణమన్నారు. అవసరాలు కోసం దాచుకున్న డబ్బులను ఇవ్వకుండా ఉద్యోగులతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుకుంటు ఒదన్నారు. వెంటనే మొత్తం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో యుటిఎఫ్ నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గజపతినగరం : బకాయిలు చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలో యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చింత భాస్కరరావు, రాష్ట్ర కౌన్సిలర్ కిల్లాడ అప్పారావు, జిల్లా సిపిఎస్ జిల్లా కన్వీనర్ పి.రాంప్రసాద్, గజపతినగరం మండల కార్యదర్శి జగదీష్, మెంటాడ, బొండపల్లి, దత్తిరాజేరు మండలాల నాయకులు కె.సత్యనారాయణ, పి.శ్రీనివాసరావు, జి.వెంకటరావు పాల్గొన్నారు.

బొబ్బిలిరూరల్ : ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలు చెల్లించాలని శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యాన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయగౌరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోరాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు ధర్నా చేపట్టినట్లు తెలిపారు. తాము దాచుకునే డబ్బులు తమకు చెల్లించడానికి తాత్సారం దేనికని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తొలుత ఎంపిడిఒ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డిటి సాయికృష్ణకు వినతి అందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్, సీనియర్ నాయకులు అజయ్ కుమార్, సత్యనారాయణ, వెంకట్రాయుడు, శ్రీనివాస్, బొబ్బిలి పట్టణ అధ్యక్షులు స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, రామభద్రపురం మండల అధ్యక్షులు సుధాకర్, వరప్రసాద్, త్రినాథ్, మహేష్, పువ్వల శ్రీనివాస్, పారినాయుడు పాల్గొన్నారు.



గజపతినగరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

మహిళ అస్థిపంజరం లభ్యం

ప్రజాశక్తి - లక్కవరపుకోట

మండలంలోని తామరాపల్లి పంచాయతీ శివారులో నందికొండ దిగువన గుర్తుతెలియని మహిళ అస్థిపంజరం లభ్యమైంది. మట్టి తవ్వకానికి వెళ్లిన గ్రామస్తులకు కంటపడడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్ఐ ఆర్.గోపాలరావు సంఘటనా స్థలానికి చేరుకుని అస్థిపంజరాన్ని పరిశీలించారు. ఎరుపు రంగు జాకెట్టు, గాజులు, బిస్కెట్ రంగు చీర ధరించినట్లు గుర్తించారు. శృంగవరపుకోట సిహెచ్‌సి వైద్యాధికారులు ఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిర్వహించారు. వేరే ప్రాంతం నుంచి మహిళను ఇక్కడికి తీసుకుని వచ్చి హత్య చేసి ఉంటారని గ్రామస్తులు భావిస్తున్నారు.



లభ్యమైన మహిళ అస్థిపంజరం

జిల్లాలో తగ్గిన ప్రమాదాలు

బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా : ఎస్‌పి దీపిక

ప్రజాశక్తి-మెరకముడిదాం

జిల్లాలో గతంలో కంటే ప్రమాదాల సంఖ్య తగ్గిందని ఎస్‌పి దీపిక తెలిపారు. బెల్ట్‌షాపులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శుక్రవారం మండలంలోని బుదరాయవలస పోలీస్‌స్టేషన్‌ను ఎస్‌పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఉన్న పలు రికార్డులను, అదే విధంగా ఖైదీలను ఉంచే గదులను, స్టేషన్ పరిధిలో ఉన్న వాహనాలను పరిశీలించారు. వాటి వివరాలను ఎస్ఐ బి.లోకేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే తొమ్మిది బెల్ట్‌షాప్‌లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసు యంత్రాంగానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిఎస్‌పి ఎ.ఎస్.చక్రవర్తి, చీపురుపల్లి సిఐ హెచ్ ఉపేంద్ర, ఎస్ఐ కెకెకె నాయుడు, గరివిడి ఎస్ఐ దామోదర్, గుర్ల ఎస్ఐ భాస్కరరావు పాల్గొన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్‌పి

ప్రభుత్వ రంగాన్ని కాపాడండి

ప్రజాశక్తి-శృంగవరపుకోట

ప్రభుత్వ రంగాన్ని కాపాడే ఎల్ఐసిని బలోపేతం చేయాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు టి.జగన్నాథం, కార్యదర్శి జి.నానిగురు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, జీవిత బీమా జాతీయాకరణ దినోత్సవం సందర్భంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎల్ఐసి ఉద్యోగుల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 1956 జనవరి 19న అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి, సి.డి దేశ్‌ముఖ్ జీవిత బీమా రంగంలో ఉన్న 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ అన్నింటిని జాతీయం చేశారని తెలిపారు. నేటి బిజెపి పాలకులు ఎల్ఐసిని దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే వాటాలను విక్రయిస్తున్నారని అన్నారు. లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణ, ప్రైవేటీకరణ చాలా వేగంగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నదనిఅన్నారు. ఈనేపథ్యంలో 'ప్రభుత్వ రంగాన్ని కాపాడండి - ఎల్ఐసిని బలోపేతం చేయండి' అనే నినాదంతో దేశవ్యాప్తంగా అన్ని కార్యాలయాల వద్ద బ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో ప్రదర్శనలు నిర్వహించామని తెలిపారు.



మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలుపుతున్న ఎల్ఐసి ఉద్యోగులు

23న జాబ్‌మేళా

ప్రజాశక్తి-విజయనగరం

వివిధ ఫార్మా కంపెనీల్లో ఉద్యోగాల భర్తీ కోసం ఈనెల 23న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. గ్లాండ్ ఫార్మా లిమిటెడ్‌లో ప్రొడక్షన్ ప్యాకింగ్, ఎపిఐపి ప్రొడక్షన్, ప్రొడక్షన్ విభాగాల్లో, మెడ్‌ప్లస్‌లో ఫార్మాసిస్ట్, ఫార్మసి, సిఎస్ఎ విభాగాల్లో ఉద్యోగాల భర్తీ జరుగుతుందని తెలిపారు. ఆయా పోస్టులను బట్టి ఐటిఐ, డిప్లమో, డిగ్రీ, ఫార్మసి, ఎస్ఎస్‌సి ఉత్తీర్ణులైనవారు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారు హైదరాబాద్, వైజాగ్, అనకాపల్లి, విజయనగరం జిల్లాల్లో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేర్లను ముందుగా డబ్ల్యాడబ్ల్యాడబ్ల్యా.ఎన్‌సిఎస్.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని, ఈనెల 23న ఉదయం 10 గంటలకు విజయనగరం ఎంఆర్ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకి హాజరు కావాలని కోరారు. ఇతర వివరాల కోసం 8919378915 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

భారతీయులంతా గర్వించే వ్యక్తి అంబేద్కర్

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

భారతీయులంతా గర్వించే వ్యక్తి అంబేద్కర్ మహనీయుడని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కొనియాడారు. దేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉందంటే, దానికి కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక సమతా సంకల్ప మహోత్సవంలో భాగంగా, స్థానిక అంబేద్కర్ జంక్షన్‌లోని బాబాసాహెబ్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారీ మానవ హారాన్ని నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, దేశంలో సుస్థిర పాలన, సామాజిక అభివద్ధి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే సాధ్యమయ్యిందని అన్నారు. దేశానికి ఆయన ఆలోచనలు మార్గదర్శకమయ్యాయని చెప్పారు. అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతీఒక్కరూ కొనసాగించాలని కోలగట్ల పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, జెడ్‌పి సిఇఒ కె.రాజ్‌కుమార్, సాంఘిక సంక్షేమాధికారి రామానందం, మెప్మా పీడీ సుధాకరరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి, రొంగలి పోతన్న, ఆశపువేణు, బంగారునాయుడు తదితర నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయులు అంబేద్కర్ : కలెక్టర్

విజయనగరం : భారతరత్న అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయులని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కొనియాడారు. అంబేద్కర్ జంక్షన్‌వద్దనున్న బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారీ మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఆవిష్కరిస్తున్న సందర్భంగా సామాజిక సమతా మహోత్సవాలను పండగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు అందరికీ శిరోధార్యమని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, సాంఘిక సంక్షేమాధికారి రామానందం, మెప్మా పిడి సుధాకరరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి, జెడ్‌పి సిఇఒ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జెడ్‌పి సిఇఒ రాజ్‌కుమార్ పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. డిపిఒ శ్రీధర్ రాజా, గ్రామ, వార్డు సచివాలయాల స్పెషల్ ఆఫీసర్ నిర్మలాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మపురి అంబేద్కర్ కాలనీలో ఇటీవల నిర్మించిన అంబేద్కర్ విగ్రహానికి మజ్జి సిరి సహస్ర పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. తోట వాసు, జాకీర్ హుస్సేన్, రామకృష్ణ, శ్రీనివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, సీనియర్ నాయకులు శంబంగి వేణుగోపాలనాయుడు, వైస్ ఛైర్మన్ చెలికాని మురళి, జెడ్‌పిటిసి సభ్యులు సంకిలి శాంతికుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు చోడిగంజి రమేష్‌నాయుడు, సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు పాల్గొన్నారు.

రామభద్రపురం : రామభద్రపురంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సరస్వతి, వైసిపి మండల అధ్యక్షులు లక్ష్మునాయుడు, జెసిఎస్ కన్వీనర్ చింతల సింహాచలం నాయుడు, మండల యువజన అధ్యక్షులు ఏకనాథ్, నాయకులు కనిమెరక అప్పారావు, అడ్డాల వెంకటరావు, మీసాల రామారావు పాల్గొన్నారు.

వేపాడ : మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి డి.సత్యవంతుడు, డిసిసిబి ఛైర్మన్ చిన్న రామనాయుడు, ఎఎంసి ఛైర్‌పర్సన్ కస్తూరి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఎన్.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

జామి : మండలంలోని జామి, జట్టేటివలస గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు ఎంపిపి సబ్బవరపు అరుణ, జెడ్‌పిటిసి జి.సరయు, వైసిపి మండల కన్వీనర్ జి.రవికుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పి.సంజీవి, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ సత్యారావు, వైస్ ఎంపిపి గేదెల వెంకటరావు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి




అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

మభ్యపెట్టడానికే అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఎస్‌సిలను మభ్య పెట్టడానికే అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరిస్తున్నారని టిడిపి విజయనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ అదితి గజపతిరాజు అన్నారు. వైసిపి ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దమనకాండకు నిరసన తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు . ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మోసపూరిత ముఖ్యమంత్రి ఎస్సీలకు గతంలో 200 యూనిట్లు చంద్రబాబు హయాంలో ఉచితంగా ఇస్తే వైసిపి ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. ఎస్‌సి విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ద్వారా మంచి విద్యను అందిస్తే జగన్ వాటిని ఎత్తివేయడమే కాకుండా ఫీజు రియింబర్స్‌మెంట్‌ను కూడా తొలగించారని అన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో ఎస్‌సిలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని విమర్శించారు. ఇటువంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా అనేకం జరిగాయన్నారు. ప్రజలు ఇకనైనా ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, కార్యాలయ కార్యదర్శి రాజేష్‌బాబు, వేచలపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అదితి గజపతిరాజు, నాయకులు

జగన్‌కు అంబేద్కర్ విగ్రహాన్ని తాకే అర్హత లేదు

ప్రజాశక్తి-విజయనగరం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని చెత్తబుట్టలో పడేసిన నిరంకుశ పాలకుడు జగన్‌కు ఆయన విగ్రహాన్ని తాకే అర్హత లేదని జనసేన నాయకులు గురాన అయ్యలు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని జగన్ తుంగలో తొక్కారని, వేలాది మందిపై అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు.

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత దళితుల పట్ల నేరాలు, ఘోరాలకు లెక్కే లేదని ఆరోపించారు. విజయవాడలో భారీ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినంత మాత్రాన ఆ పాపాలు పోవన్నారు. చేసిన పాపాలకు జగన్‌రెడ్డి మూల్యం చెల్లించుకోవడం ఖాయమన్నారు.

నర్తనశాల విద్యార్థులకు రికార్డ్స్ బుక్‌లో స్థానం

ప్రజాశకి-విజయనగరం టౌన్

ఇటీవల అంతర్జాతీయ కర్ణాటక సంగీత నృత్య అకాడమీ నిర్వహించిన నృత్య పోటీలలో విజయనగరానికి చెందిన నర్తనశాల విద్యార్థులు పాల్గొని రికార్డ్స్ బుక్‌లో స్థానం సంపాదించారని అకాడమీ డైరెక్టర్ డాక్టర్ బి.రాధికారాణి పేర్కొన్నారు. శుక్రవారం ఎస్‌విఎన్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నర్తనశాల అకాడమీ గౌరవ అధ్యక్షులు ఎస్ఎస్ఎస్ఎస్ రాజు, అష్టలక్ష్మి ఆలయం ధర్మకర్త ఉమా బాలాజీ, ఎస్‌విఎన్ హోటల్ ఎమ్‌డి శివకుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో నర్తనశాల అకాడమీ ఉపాధ్యక్షులు టిఎల్ఎన్ మూర్తి, కార్యదర్శి సూర్యలక్ష్మి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టిడిపి ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులుగా రాజశేఖర్

ప్రజాశక్తి-నెల్లిమర్ల

టిడిపి విజయ నగరం పార్ల మెంట్ నియోజకవర్గం ప్రొఫెషనరల్ వింగ్ అధ్యక్షులుగా కాళ్ళ రాజ శేఖర్ నియమితులయ్యారు. జాపు పేటకు చెందిన మాజీ సైనికుడు కాళ్ళ రాజశేఖర్ ఉద్యోగ విరమణ అనంతరం టిడిపి పట్ల మక్కువతో పార్టీలో చేరి కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఇటీవల పార్టీ పిలుపుమేరకు ఓటర్ల చేర్పులు, మార్పులు విషయంలో క్రియాశీలకంగా వ్యవహరించి కొత్త ఓట్లు నమోదు చేయించారు. యువకుడైన రాజ శేఖర్ సేవలు గుర్తించి పార్టీ అధిష్టానం పార్లమెంటు అధ్యక్షులుగా నియమించింది.



ఆక్రమణకు గురైన భూములను పరిశీలిస్తున్న తహశీల్దార్, ఆర్ఐ

డి పట్టా భూముల పరిశీలన

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని కెజిపూడి రెవెన్యూ పరిధిలోని డి-పట్టా భూములను తహశీల్దార్ ప్రసన్నకుమార్ శుక్రవారం పరిశీలించారు. ఆ భూములను కొంతమంది ఆక్రమించి, రోడ్లు వేసి, హద్దులు మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న తహశీల్దార్ క్షేత్రస్థాయిలో ఆ భూములను పరిశీలించారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి, ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రామలక్ష్మి, సర్వేయర్ శ్రీను, విఆర్ఒ శ్రీను పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న కళాకారులు

వైభవంగా ముత్యాలమ్మ జాతర

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలో ముత్యాలమ్మ తల్లి జాతర శుక్రవారం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారి దర్శనానికి యాత్రికులు బారులు తీరారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. పాటూరు గ్రామంలో గురువారం రాత్రి జనార్ధనస్వామి, పైడితల్లమ్మ జాతరలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి, వైసిపి నాయకులు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ కె.వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ కె.రమణమూర్తి, నాయకులు గంగు నాయుడు పాల్గొన్నారు.

వరుణ్‌తేజ్ పుట్టినరోజు వేడుకలు

విజయనగరంటౌన్ : చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ జన్మదిన వేడుకలు శుక్రవారం జిఎస్ఆర్ హోటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నాయకులు గురాన అయ్యలు హాజరై కేక్ కట్ చేశారు. అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ వరుణ్ తేజ్ సినీ ఇండస్ట్రీలో విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.

ఘనంగా యోగి వేమన జయంతి

విజయనగరం టౌన్ : ప్రజాకవి 372వ జయంతి ఉత్సవాలను స్థానిక రాజీవ్ స్టేడియం ఎదురుగా ఉన్న రెడ్డి సంక్షేమ సేవాసంఘం కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో సరగడ నర్సయ్యరెడ్డి, రెడ్డి సంక్షేమ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



పట్టుబడిన గంజాయితో పోలీసులు


95 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-గజపతినగరం

స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్సు వద్ద పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో 95కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బొబ్బిలి డిఎస్‌పి పి.శ్రీధర్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ట్రైనీ డిఎస్‌పి ఎస్.మహేంద్ర ప్రస్తుతం గజపతినగరం ఎస్‌హెచ్ఒలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈనెల 18న ఆయనకు వచ్చిన సమాచారంతో ఆర్‌టిసి కాంప్లెక్సు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఒడిశా రాష్ట్రం పడువా నుండి కారులో గంజాయి తరలిస్తున్న కేరళ రాష్ట్రానికి చెందిన ముగ్గురిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.1.90 లక్షల విలువైన 95 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో సిఐ ఎన్.వి.ప్రభాకర్, ఎస్ఐ యు.మహేష్ పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-బొబ్బిలి



కాలిపోతున్న బైక్

స్థానిక గ్రోత్ సెంటర్ వద్ద త్రుటిలో ప్రమాదం తప్పింది. రామభద్రపురం నుంచి బొబ్బిలి వస్తున్న ద్విచక్ర వాహనానికి ఇంటర్నల్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించాయి. వాహనదారుడు గమనించి ద్విచక్ర వాహనాన్ని నిలిపేసి, దూరంగా జరగడంతో ప్రమాదం తప్పింది. చూస్తుండగానే వాహనం పూర్తిగా అగ్నికి ఆహుతైంది.

వైసిపి పాలనలో అధోగతిపాలు

మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్

ప్రజాశక్తి-రేగిడి

వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ అన్నారు. రేగిడి మండలం బాలకావివలస గ్రామంలో శుక్రవారం వైస్ సర్పంచ్ వై కార్తీక్, ఆల్తి రమణ, డోల గణేష్, రామారావు, చందక రామారావు, గోవింద ఆధ్వర్యాన 250 కుటుంబాలు వైసిపిని వీడి కొండ్రు సమక్షంలో టిడిపిలో చేరాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమిని ముందే ఊహించిన జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో ఎమ్మెల్యేలను బదిలీ చేసే పనిలో పడ్డారన్నారన్నారు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యేలను బదిలీ చేసి కొత్త ముఖాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేసే ప్రయత్నిస్తున్నారని కొండ్రు విమర్శించారు. కార్యక్రమంలో కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, పాలూరి రామినాయుడు, గురవాన నారాయణరావు, మజ్జి శ్రీను, ధనుంజయ్, శాసపు రమేష్ కుమార్, తమ్మినాయుడు, గేదెల గోవిందా, బోడి నాయుడు, ఎ.శ్రీను పాల్గొన్నారు.



రేగిడి.. పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న కొండ్రు మురళీమోహన్

తీర్పుకు వక్ర భాష్యం చెప్పకండి

విజయనగరం కోట : కోర్టు తీర్పులకు వక్ర భాష్యం చెప్పవద్దని అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవలస సుధాకర్ రెడ్డిని టిడిపి న్యాయ విభాగం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు ఉపాధ్యాయుల రవిశంకర్ అన్నారు. శుక్రవారం అశోక్ బంగ్లా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుంచి కంటెమ్ప్ట్ కేసులు, ప్రభుత్వ వ్యతిరేక రిట్ పిటీషన్లు, హైకోర్టులో పిటిషన్ ఇలా ఎన్నో కేసులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేస్తుండడం చూస్తున్నామన్నారు. అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవలస సుధాకర్ రెడ్డి నాలుగేళ్ల ముందు వరకు కూడా ఎవరన్నది ఎవరికీ అంతగా తెలియదన్నారు. ముఖ్యమంత్రి జగన్ వచ్చిన తరువాత తమ సామాజిక వర్గానికి చెందిన పొన్నవలస సుధాకర్ రెడ్డిని అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా నియమించారని తెలిపారు. స్వామి భక్తి ఎక్కువైపోతే ఎడిషనల్ అడ్వైజర్ జనరల్ పదవికి రాజీనామా చేసి వైసిపిలో కార్యకర్తగా జాయిన్ కావాలని హితవు పలికారు. చంద్రబాబును సీనియర్ న్యాయవాది కనకల రవీంద్రను వ్యక్తిగతంగా దూషించడం భావ్యం కాదన్నారు. కార్యక్రమంలో న్యాయ విభాగ విజయనగరం నియోజకవర్గ అధ్యక్షులు ఉంగ్రాళ్ళ రాజేష్, న్యాయ విభాగ రాష్ట్ర సభ్యులు కలిశెట్టి ఈశ్వరరావు, న్యాయవాది ఎఎ రాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో వివాదాలకు తావివ్వొద్దు



ముక్కాంలో మత్స్యకార నాయకులతో మాట్లాడుతున్న డిఎస్‌పి గోవిందరావు

డిఎస్‌పి గోవిందరావు

ప్రజాశక్తి-భోగాపురం

రానున్న ఎన్నికల్లో వివాదాలు తావులేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలని విజయనగరం డిఎస్‌పి ఆర్.గోవిందరావు మత్స్యకారులకు సూచించారు. మండలంలోని తీరప్రాంత గ్రామాలైన ముక్కాం, చేపలకంచేరు, ముంజేరు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ముక్కాం గ్రామంలో మత్స్యకారులతో మాట్లాడారు. వివాదాలకు వెళ్లకుండా ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని గ్రామపెద్దలకు తెలిపారు. భోగాపురం, పూసపాటిరేగ మండలాలకు చెందిన మత్స్యకారులు విశాఖపట్నంలో ఉంటున్నందున వివిధ కేసుల్లో ఉన్నవారు, రౌడీషీటర్‌గా నమోదైన వారి వివరాలను సేకరించాలని సిఐ వెంకటేశ్వరరావుకు సూచించారు. ఎస్ఐ సూర్యకుమారి, ఎఎస్ఐ రాజు, ముక్కాం గ్రామ నాయకులు వాసుపల్లి రెయ్యుడు, బడే నాయుడు, ధనరాజ్ పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి-కొత్తవలస

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీల్లో చేపట్టే అభివృద్ధి ప్రణాళికపై రెండు రోజులపాటు ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించే శిక్షణను శుక్రవారం ఎంపిడిఒ వై.పద్మజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు భవిష్యత్తు ప్రణాళికపై సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి క్రరి ధర్మారావు, ఇంజినీరింగ్ అధికారి స్వామినాయుడు పాల్గొన్నారు.

వేపాడ : ఎంపిడిఒ కార్యాలయంలో సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై ఎంపిడిఒ ఉమ ఆధ్వర్యాన శిక్షణ ఏర్పాటుచేశారు. ఎంపిపి డి.సత్యవంతుడు మాట్లాడుతూ పంచాయతీకి ఏ విధంగా ఆదాయం చేకూర్చుకోవాలో వివరించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వివి చిన్న రామినాయుడు, ఎఎంసి చైర్‌పర్సన్ ఎం.కస్తూరి పాల్గొన్నారు.



వేపాడ.. మాట్లాడుతున్న ఎంపిపి సత్యవంతుడు

నవోదయ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-బాడంగి

బాడంగి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం జరిగే నవోదయ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు చీఫ్ సూపరింటెండెంట్ దత్తి సత్యనారాయణ,సెంటర్ లెవెల్ అబ్జర్వర్ ఎల్.బాపు జవహర్ తెలిపారు. శనివారం ఉదయం 11.30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, విద్యార్థుల ఫొటో గుర్తింపు కార్డు తీసుకురావాలని సూచించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష రాసేందుకు అనుమతి ఉండదని చెప్పారు. 287 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.



శృంగవరపుకోటలో వినతి అందిస్తున్న తెలగ సంక్షేమ సంఘం నాయకులు

'తెలగ'ను బిసిలో చేర్చాలని వినతి

ప్రజాశక్తి-డెంకాడ

తెలగ సామాజిక తరగతిని బిసిలో చేర్చాలని ఆ సంఘం నాయకులు తహశీల్దార్ ఆదిలక్ష్మికి శుక్రవారం వినతి అందించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పిట్ట అప్పారావు, భావన గురునాథరావు, భావన శ్రీనివాసరావు, సకల శ్యామలరావు, దాడిశెట్టి వాసు, భావన సన్యాసిరావు పాల్గొన్నారు.

భోగాపురం : తెలగ సామాజిక తరగతిని బిసి జాబితాలోకి చేర్చాలని ఆ సంఘం నాయకులు ఆర్‌డిఒ సూర్యకళకు వినతిపత్రం అందజేశారు.

శృంగవరపుకోట : తెలగ సామాజిక తరగతిని బిసి జాబితాలోకి చేర్చాలని తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతి అందించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రౌత్ శంకర్రావు, చింత సంజీవరావు, గుండాపు కృష్ణ, ఆకుల వెంకటేష్, చింత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
O.S. No. 72/ 2022

Between:
1.Sri Turpati Rama Krishna and other ....Plaintiff
And:
Smt. Turpati Venkata Lakshmi &2 others ....Defendants
To,
D-1: Smt. Turpati Venkata Lakshmi W/o. Late T.A.S.Karunakarudu, Hindu, aged 53 years, House Wife, R/o.D.No.4-21 B.C.Colony, Golzam Village, L.Kota Mandal, Vizianagaram District-535161
D-2: Turpati Sunitha D/o. Late T.A.S.Karunakarudu, Hindu, aged 32 years, -Rest Do-
D-3: Turpati Saí, S/o. Late T.A.S.Karunakarudu, Hindu, aged 28 years, -Rest Do-

NOTICE

Please take court notice/summons that the above suit is filed against the defendants 1 to 3 who succeeds the estate of the deceased Turpati Appala Sanyasi Karunakarudu, before the Hon'ble Senior Civil Judge Court at Vizianagaram for recovery of money under pro-note dated **10-07-2021** for Rs. **32,00,000/-(Rupees Thirty Two Lakhs Only)** along with interest thereon. Due to non service of Court Summons all of you i.e. defendants No.1 to 3, Thus, the Hon'ble Court pleased an order to serve the summons/notice under substituted service to the above stated Defendants 1 to 3.

Therefore, hereby, informing you that the above matter is posted to **06-02-2024** for your appearance before the Honourable Senior Civil Judge at Vizianagaram at **10-30 A.M**. If you fail to attend on that day, the matter will be heard and decided exparty.

(By Court Order)
J.V.V.JAGADEESWARA RAO
G.RAMANJINEYULU, Advocates,
Vizianagaram District. Cell: 9246616118

IN THE HONOURABLE COURT OF SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
E.P. 127/2013 IN OS 265/2008

Between :
Pandranki Jayamma .... DHR
And:
Seela Venkanna & 2 others ...JDR

R1) Seela Venkanna S/o Narayana Kondavelagada Village, Nellimarla Mandal, Vizianagaram Dist.
R2) Seela Ramana S/o Venkanna -Rest Ditto-
R3) Seela Srinu S/o Venkanna -Rest Ditto-

పైన ఉదహరించిన అమలు పిటీషన్ యందు ఋణగ్రస్తులైన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపియున్న ప్పటికీ అందుకొనక బుద్ధిపూర్వకముగా కాలయాపన చేయుచూ ఉన్నారు. సదరు వాయిదా **తే 31-01-2024** న వున్నది.

గాన పైన ఉదహరించిన వాయిదా తేదీకి ఋణగ్రస్తులైన మీరు స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై దావా విషయములు జరిపించుకొనవలసినదిగా తెలియ జేయుచున్నాము. అట్లు జరిపించుకొననిచో సదరు కేసు విషయములు ఋణగ్రస్తులైన మీకు పరోక్షముగా విచారించి తీర్మానించెదరని శ్రీకోర్టు వారి ఉత్తర్వు ప్రకారం ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

B.S.Kumar
Advocate for the DHR
Vizianagaram

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (APGVB)
బోనంగి శాఖ, రీజనల్ ఆఫీస్, విజయనగరం

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ తెలుపబడిన మా శాఖ యందు ఖాతాదారుడు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి ఋణము పొందియున్నారు. అట్టి ఋణం మొత్తం సకాలంలో చెల్లించవలసిందిగా నోటీసులు పంపియున్నాము. గడువులోగా ఋణం చెల్లించని కారణంగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములను "ఎక్కడ ఎలాగ ఉన్నవి అలాగే" అనే ప్రాతిపదికపై ఈ క్రింది తెలియజేసిన శాఖలో బోనంగి శాఖకు సంబంధించిన ఆభరణములను బోనంగి శాఖలో తేది : 29-01-2024 సోమవారం సాయంత్రం 4గం॥లకు వేలం నిర్వహించబడును.

ఖాతా నెం.	ఋణ గ్రహీత పేరు తండ్రి/ భర్త చిరునామా	ఐటమ్	బరువు
73195397409	Kali Shiva Ganesh Yevarna, S/o Venku Naidu Raja Veedhi, Kothavelagada, Gantyada Mandalm, Vizianagaram Pin - 535160	Black Beads Chain With Locket -1 Chain of 2 Rows With Stones -1 Papidichenu - 1 Rings - 2 Yettugolusulu - 2	35.28 Grams 18.89 Grams 05.16 Grams 05.35 Grams 03.45 Grams
		Total - 7	68.1300 Grams

వేలం నియమ నిబంధనలు : 01. వేలం APGVB పైన తెలిపినవి బోనంగి శాఖ యందు జరుపుబడును. 02. వేలంలో పాల్గొనదలచిన వారు రూ॥ 5,000/- సెక్యూరిటీ డిపాజిట్ చేయవలెను. 03. పోటీదారు డబ్బు మొత్తం వెంటనే చెల్లించి ఆభరణములు తీసుకొనవలెను. 04. ఆభరణములు వేలం సమయములో మాత్రమే తనిఖీ చేసుకొనవలెను. 05. సరియైన విలువ రానిచో లేదా ఏ కారణము లేకుండా వేలం రద్దు చేయుటకు బ్రాంచి మేనేజరుకు అధికారం కలదు. మిగతా వివరాలకు బ్రాంచి మేనేజర్ ను సంప్రదించగలరు.

ఇట్లు
శాఖ నిర్వాహణాధికారి, బోనంగి శాఖ,
విజయనగరం, పిన్-535160, సెల్ : 9490157060

IN THE HONOURABLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.P. 42/2022

Between:
Sri Munagavalasa Srikanth Bhagirath Patnaik . . . Petitioner
And:
Smt Bondala Nagaveni and others . . . Respondents

NOTICE TO THE RESPONDENTS:
1. Smt Bondala Nagaveni, (Team leader to R- 2 to 8) Husband's name not known, Hindu, Aged about 38 years, business, Resident of Plot No.616, Babametta, Vuda Colony, Near e-seva, Vizianagaram- 535 002, Mobile No.6302661378, e-mail ad nagavenibondala@gmai.com
4. Ravva Raghubabu, Father's name not known, Hindu, Aged about 45 years, business, C/o Smt Bondala Nagaveni, Resident of Plot No.616, Babametta, Vuda Colony, Near e-seva, Vizianagaram- 535 002,
5. Gunda Rajani, Husband's name not known, Hindu, Aged about 32 years, business, C/o Smt Bondala Nagaveni, Resident of Plot No.616, Babametta, Vuda Colony, Near e-seva, Vizianagaram-535 002,
6. Pallavi Simha, Husband's name not known, Hindu, Aged about 30 years, business, C/o Smt Bondala Nagaveni, Resident of Plot No.616, Babametta, Vuda Colony, Near e-seva, Vizianagaram-53 002,
7. Tellam Lakshmi, Husband's name not known, Hindu, Aged about 33 years, business, C/o Smt Bondala Nagaveni, Resident of Plot No.616, Babametta, Vuda Colony, Near e-seva, Vizianagaram- 535 002,
8. Sutrapu Mani Kumar, Father's name not known, Hindu, Aged about 35 years, business, C/o Smt Bondala Nagaveni, Resident of Plot No.616, Babametta, Vuda Colony, Near e-seva, Vizianagaram- 535 002,

Please take notice that the above IP filed by the Petitioner against Respondents seeking adjudicate him as insolvent which stands posted to **05-02-2024** for your appearance. You should appear before the above court at **10-30 A.M** failing which the above matter would be decided in your absence.

(BY ORDER OF HONOURABLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM)
S.V.PRASAD
Advocate, Balayya Sastry Layout Seethammadhar, Visakahpatnam-13.
Cell : 9848561109, 9059033344

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ **చక్కురి మహారత్నం,** W/o అప్పారావు నివాసం, డోర్ నెంబర్ 23-78/4, ఈస్ట్ పాయింట్ కాలనీ, శ్రీనివాసనగర్, సింహాచలం, విశాఖపట్నం గారు ఇచ్చిన భోగట్ట మేరకు యావన్మంది ప్రజా నీకమునకు ఇస్తున్న బహిరంగ ప్రకటన.

నా క్లయింట్ **చక్కురి (గట్టి) మహరత్నం గారు** లేట్ గట్టి సత్యనారాయణ దుర్గమ్మ లకు 6వ సంతానం. సదరు లేటు సత్యనారాయణ దుర్గమ్మలకు రాజాం పట్టణ మరియు పరిసర గ్రామ ప్రాంతాలలో వారసత్వ రూపేన మరియు స్వార్జితమైన స్థిర, చర ఆస్తుల కలవు. వారు తమ జీవనపర్యంతం వాటిని అనుభవిస్తూ వృద్ధి చేస్తూ ఎటువంటి వీలునామాలు గిఫ్ట్ డీడ్‌లు ఆస్తి పంపకము చేయకుండా కాలం చేసినారు ఇది అదునుగా తీసుకొని **నా క్లయింట్ అన్నయ్య గట్టి రామచంద్రరావు మరియు తమ్ముడు అయినా గట్టి నారాయణప్పుడు @ గట్టి పాపారావు ఇతని భార్య గట్టి పద్మావతి మరియు అన్నయ్య కుమారులు అయినా గట్టి అవినాష్, గట్టి చిరంజీవి మరికొందరితో** కలిసి లేని వీలు నామాలు తప్పుడు పత్రాలు సృష్టించి నా క్లయింట్ తల్లిదండ్రులైన అయిన లేటు సత్యనారాయణ దుర్గమ్మ గారి అవిభక్తమైన ఉమ్మడి ఆస్తుల నుండి నా క్లయింట్‌కు తన న్యాయబద్ధమైన సమానమైన వాటా ఇవ్వకుండా కొంతమందికి ఉమ్మడి ఆస్తులను అమ్ముతున్నారని తెలిసి నా క్లయింట్ శ్రీకాకుళం 4వ అడిషనల్ జిల్లా కోర్టులో ఆస్తి పంపకం కోసం OS 73/2016 కేసును పై వ్యక్తులపై వేసినారు మరియు సదరు ఉమ్మడి ఆస్తులు కొన్న కొంతమంది పైన కూడా కేసు వేసినారు, కావున యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న వ్యక్తులతో లేటు గట్టి సత్యనారాయణ దుర్గమ్మ గారి అవిభక్తమైనా ఉమ్మడి ఆస్తులపై ఎవ్వరైనా ఎటువంటి య లావాదేవిలు కొనుగోలు అమ్మకం జరిపిన అవి చెల్లనేరవు మరియు నా క్లయింట్‌కు ఎటువంటి బాధ్యత లేదు. సదరు ఆస్తులు అన్ని కోర్టు పరిధిలో ఉన్నవి. శ్రీ కోర్టు వారి చివరి ఆదేశానుసారం సదరు ఉమ్మడి ఆస్తులపై లావాదేవీలు జరిపిన అందరి పైన సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకొనబడతాయి అని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము.

ఎం.వి. కామేశ్వరరావు
అడ్వకేట్,
శ్రీకాకుళం, సెల్: 9441568879

విగ్రహాన్ని చూసి మురిసిపోవద్దు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ

ప్రజాశక్తి-వేపాడ



ఓవైపు దళిత, గిరిజనులపై దాడులకు తెగబడుతూ, మరోవైపు పాలకులు కపట ప్రేమను చూపిస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అంబేద్కర్ విగ్రహాన్ని చూసి ఎవరూ మురిసిపోవద్దని, ప్రభుత్వం మరోసారి దళితులను మోసగించేందుకు సిద్ధమైందని తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. సిఎంగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు 9757 మందిపై దాడులు జరిగాయని చెప్పారు. దళితులపై దాడులను సిఎం జగన్ ఇంతవరకు నివారించలేక కౌశమామగా అవతారమెత్తి మోసం చేయడంలో ఘనాపాటిగా నిలిచిన విషయం అందరికీ తెలుసునన్నారు. అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకాలు చేసి, పూలమాలలు వేయాలని ఇప్పుడు ఆదేశాలు కూడా ఇచ్చారని గుర్తుచేశారు. ఇంతవరకు లేని అభిమానం ఇప్పుడే ఎందుకు పుట్టిందో ఒక్కసారి ఆలోచించుకోవాలని ఎస్‌సి, ఎస్‌టి మేధావులు, నాయకులను కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

సిఎం సభను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే బడ్డుకొండ

ప్రజాశక్తి-డెంకాడ

ఈ నెల 25న భీమిలిలో నిర్వహించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయం నుంచి వందమంది రావాలని కోరారు. సమావేశంలో ఎంపిపి బి.వి.వాసుదేవరావు, వైస్ ఎంపిపి పి.తమ్మినాయుడు, పిఎసిఎస్ చైర్మన్లు రొగలి కనక సింహాచలం, బాలి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఐక్యంగా సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-బొబ్బిలి

బొబ్బిలి కేంద్రంగా పలు రంగాల్లో కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తూ సమాజానికి మరిన్ని సేవలను అందించాలని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం స్థానిక రైల్వేస్టేషన్ సెంటర్‌లో ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో యంగ్‌మెన్స్ హ్యాపీ క్లబ్ అధ్యక్షులు ఎం.విజయమోహన్‌రావు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళింగ వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు సుంకరి సాయి రమేష్ మాట్లాడుతూ ప్రతీ సంస్థ సభ్యుడు సామాజిక సమస్యల పట్ల సత్వర స్పందన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆనందోబ్రహ్మ సూపర్ సింగర్స్ అకాడమీ సలహాదారు గంటి ప్రసాదరావు, రచనా సమాఖ్య సభ్యులు పి.నాగరాజు, ఎం.సి.హెచ్ గౌరు నాయుడు, గ్రీన్ బెల్ట్ సొసైటీ సభ్యులు ఎస్‌వి రమణమూర్తి, ఎ.లక్ష్మణరావు, ఆనందోబ్రహ్మ సభ్యులు జి.కరుణాకర్, బి.రత్నకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి విజయనగరం వారి కోర్టులో
IP 28/2023

Between:
ఎలకల క్రిష్ణ ......పిటీషనరు
And:
పెద్దింటి దుర్గాప్రసాద్ మరియు ఇతరులు ....రెస్పాండెంట్లు

నోటీసు

1. పెద్దింటి దుర్గాప్రసాద్ S/o అప్పలసూరి, వయస్సు 40సం॥, హిందూ, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
2. యజ్జిపురపు శ్రీరాములు S/o లేటు అప్పన్న, వయస్సు 70సం॥, హిందూ, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
3. యజ్జిపురపు రామునాయుడు S/o లేటు అప్పన్న, వయస్సు 42సం॥, హిందూ, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
4. ఎలకల రామునాయుడు S/o అచ్చోడు, వయస్సు 45సం॥, హిందూ, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
5. యజ్జిపురపు అప్పలనాయుడు S/o అప్పలరాములు, వయస్సు 37సం॥, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
6. ఎచ్చెర్ల అప్పారావు, S/o వీరభద్రుడు, వయస్సు 60సం॥, హిందూ, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
7. శ్రీమతి బొర్రా ధనలక్ష్మి W/o లేటు రామకృష్ణ, వయస్సు 50సం॥, హిందూ, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
8. పెనుమజ్జి కాంతమ్మ, W/o తవిటినాయుడు, 50సం॥, హిందూ, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
9. యజ్జిపురపు గాల్లోడు, S/o లేటు పెంటమ్, 37సం॥, హిందూ, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
10. యజ్జిపురపు లచ్చయ్య S/o శ్రీరాములు, వయస్సు 38సం॥, హిందూ, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
11. యజ్జిపురపు శ్రీనివాసరావు S/o జనార్దన వయస్సు 45సం॥, హిందూ, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
12. ఎలకల తౌడు లచ్చయ్య S/o శ్రీరాములు, వయస్సు 38సం॥, హిందూ, R/of దుమ్మెద గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా.
13. మండల రాము S/o లేటు రామస్వామి, వయస్సు 60సం॥, హిందూ, R/of రిక్షా కాలనీ, చీపురుపల్లి గ్రామం, చీపురుపల్లి మండలం, విజయనగరం జిల్లా.
14. చందక సత్యం S/o పైడప్పడు, వయస్సు 60సం॥, హిందూ, వ్యవసాయం, R/of యాడిక గ్రామం, మెరకముడిదాం మండలం, విజయనగరం జిల్లా.

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా ఇందలి పిటీషనరు పై నెంబరు ఇన్‌సాల్వెన్సీ పిటిషను మీపై దాఖలు చేసి అతనిని ఇన్‌సాల్వెంటు పర్సన్‌గా డిక్లేర్ చేయమని దాఖలు చేసియున్నాడు. సదరు పిటీషను తే 31-1-2024దీ మీ యొక్క హాజరు నిమిత్తం వేయబడి యున్నది. కవున మీరు స్వయంగా కాని, మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని లేక మీ యొక్క ఆథరైజ్డ్ పర్సన్‌గాని కోర్టువారి ముందు హాజరు అవ్వవలెను. అటుల **తే 31-1-2024దిన ఉదయం గం॥ 10-30ని॥**లకు హాజరుకాని యెడల మీ పరోక్షములో కోర్టువారు వారి యొక్క పత్రముల ననుసరించి తగిన తీర్పు ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వి.రత్నకుమారి
అడ్వకేట్, విజయనగరం
సెల్: 9491842296